

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 26 డిసెంబర్ 2023 | పేజీలు : 04


# జాన్‌పాల్, జాన్సన్‌కు కలెక్టర్, ఎమ్మెల్యేల ప్రశంసలు

## - కృతజ్ఞతలు తెలిపిన జాన్‌పాల్ జాన్సన్



శాలువా కప్పి మెమెంటో అందిస్తున్న కలెక్టర్ కేతన్‌ఖర్గే ఎమ్మెల్యే అనంత



కలెక్టర్, ఎమ్మెల్యే అనంత చేతులు మీదుగా ప్రశంసలు అందుకుంటున్న దృశ్యం

**గుమ్మఘట్ట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

గుమ్మఘట్ట మండలం గోనభావి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌ఖర్గే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శింగనమల మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్ జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ పాస్టర్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు చేతుల మీదుగా శాలువా కప్పి మెమెంటో అందించి ఘనంగా సన్మానం చేశారు. క్రిస్మస్ సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ మైనార్టీ ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వం అధికారిక క్రిస్మస్‌లో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, ఉరూ ఊద అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్ గోనభావి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములను జాన్‌పాల్ జాన్సన్ ఒకే వేదికపై ఆశీనులై కలెక్టర్ ప్రశంసలు ఘనంగా పొందుకున్నారు. ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి జోనల్ చైర్ పర్సన్ మంజుళ నగరపాలక సంస్త డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త దిబ్బల మధ్య అలనాటి కుట్టు శిక్షణ కేంద్రం



కుట్టు శిక్షణ కేంద్రం వద్ద సెల్ఫీ దిగుతున్న మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో మహిళలకు ఉపాధి కోసం పురపథకం కింద ప్రారంభిం చిన కుట్టు శిక్షణ కేంద్రం నేడు చెత్తదిబ్బల మధ్య దీనంగా దర్శనిమిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం తన 50వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా రాయ దుర్గం పట్టణంలోని కుట్టు శిక్షణ కేంద్రం దుస్థితిపై ఆయన 37వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. రాయదుర్గం గార్మెంట్స్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందన్నారు. పూర్వం చేనేత పరిశ్రమను నమ్ముకొని ఇక్కడి ప్రజలు జీవ నం సాగించేవారన్నారు. చేనేత పరిశ్రమకు గడ్డు కాలం దాపరించి మగ్గాలన్ని మూతపడిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా దుస్తుల తయారీని ఇక్కడి వారు ఎంచుకున్నారన్నారు. ప్రస్తుతం వేలాది కుటుంబాలు రాయదుర్గంలో దుస్తుల తయారీపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఆరంగంలో మహిళలకు వృత్తి నైపుణ్యం పెంచడంతో పాటు స్వయం ఉపాధి కల్పించాలని పురపథకం కింద భవనాన్ని గతంలో నిర్మించారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సవ ంయంలో టాటా సంస్థను ఒప్పి ంచి వారి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ, దుస్తుల తయారీ కేంద్రాన్ని నిర్వహించామని తెలి పారు. వైసిపి ప్రభుత్వం నిర్ధాక్షి ణంగా ఈ కేంద్రాన్ని నాలుగేళ్ల మూసేసిందన్నారు. తాజా గా ఎమ్మెల్యే కాపు ఈ భవనాన్ని ఆయన అనుచరుడికి గోడౌన్‌గా ఉపయోగించుకోవడానికి ఇ చ్చాడని తెలిసిందన్నారు. వేలాది మందికి ఉపయోగ పడాల్సిన కు ట్టు శిక్షణ కేంద్రాన్ని కాపు తన స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగిం చుకుంటున్నాడని కాలవ ఆరోపించారు. గార్మెంట్స్ కార్మికులపై అతనికి ఏమాత్రం శ్రద్ధ లేద న్నారు. కుట్టు శిక్షణ కేంద్రం అవరణాన్ని చెత్త పాలకులు చెత్త దిబ్బ లమయంగా మార్చారని దుయ్యబట్టారు. ఈ చెత్త ప్రభుత్వాన్ని దింపే యడానికి ఆందరూ ఐకమ త్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నియంత్రిక దొంగలపై నియంత్రణేది..?

- వరుస చోరీలతో అన్నదాతల ఆందోళన
- రూ. 4 లక్షల విలువైన 8 నియంత్రికల ధ్వంసం
- రాగి కోసం రాత్రివేళల్లో దొంగలవేట



దొంగలకు వరంగా మారిన విద్యుత్తు నియంత్రికలు

**యాడికి(తాడిపత్రి),డిసెంబరు 25,ప్రభాతవార్త:**

గోరుచుట్టుపై రోకటి పోటులా మారింది యాడికి మండలంలోని రైతుల పరిస్థితి. ఒకవైపు జాడలేని వర్షాలతో పెట్టుబడి కూడా రాని దుస్థితిలో ఉన్న కొద్దిపాటి బోర్లలోని నీటితో పంటలు సాగు చేసుకుంటున్న వేళ నియంత్రికల దొంగలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. గత అయిదారేళ్ల కిందట దాదాపు 74 నియంత్రికల చోరీకి పాల్పడిన దొంగలు ఆ తర్వాత ఇటువైపు తమ దృష్టిని తగ్గించినా ప్రస్తుతం మళ్లీ ఉధృతం చేశారు. పంటలు చేతికొస్తున్న వేళ్ల రైతుల పొలాల్లోని విద్యుత్తు నియంత్రికలను చాకచ క్యంగా ధ్వంసంచేస్తూ అందులోని రాగి తీగల ను దొంగలు తస్కరిస్తున్నారు. ఆదిలోనే వారి ఆగడాలను కట్టడిచేయకపోతే రైతులు మరింత ఆందోళనకు గురవ్వాల్సిన పరిస్థితి తలెత్తనుం దని పలువురు అన్నదాతలు పేర్కొంటున్నారు.

**- వరుస చోరీలు..!**

డిసెంబరు 8న వీరన్నపల్లిలో రెండు 25 కేవీ విద్యుత్తు నియంత్రికలను ధ్వంసం చేయడంతో చోరుల ఆగడాలు ప్రారంభమ య్యాయి. తిరిగి వేములపాడు రోడ్డులోని రైల్వే వంతెన సమీపంలోని తూట్రాళ్లపల్లి పొలంలో బ్రహ్మనందరెడ్డి అనే రైతుకి చెందిన 16 కేవీ విద్యుత్తు నియంత్రికను ఈ నెల 16న దొంగలు ధ్వంసం చేసి అందులోని రాగిని ఎత్తుకెళ్లారు. ఆ తర్వాత సోమవారం గోపాల్, దేవరాజు, రామప్పనాయుడు,మధు అనే చందన రైతులకు సంబంధించిన నాలుగు 16 కేవీ విద్యుత్తు నియంత్రికలు, రాయలచెరువు రాధాకృష్ణకు చెందిన ఒక 25 కేవీ విద్యుత్తు నియంత్రికను ధ్వంసం చేసి రాగి తీగలను ఎత్తుకెళ్లారు. గతంలోనూ ఇలాగే వరుస చోరీలతో రైతులు బెంబేలెత్తి పోయారు. ప్రస్తుతం వరుస చోరీలను చూస్తున్న రైతులు అప్పటి పరిస్థితి పునరావృతమవుతుందా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- అన్నదాతలకు అవస్థలే..!**

రైతులు ఒక 16 కేవీ విద్యుత్తు నియంత్రికను కొనుగోలు చేయాలంటే దాదాపు రూ. 50 వేలు, ఒక 25 కేవీ కొనుగోలుకు రూ. 60 వేలు ఖర్చు అయ్యే పరిస్థితి నెలకొంది. ఆ లెక్కన ఈ నెలలోనే రూ. 4 లక్షలకు పైగా విలువైన నియంత్రికలు ధ్వంసానికి గురయ్యాయి. ఒకవేళ పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ జారీ చేసినా విద్యుత్తు అధికారుల చుట్టూ తిరిగి అంతే సామర్థ్యమున్న నియంత్రికను తెచ్చుకోవడానికి అన్నదాతలు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. కాలయాపనతో పాటు వ్యయప్రయాసలు వాటికి అదనం. ఇంతా చేస్తే నియంత్రికను అమర్చేలోపు సాగులో ఉన్న పంటను కాపాడుకోవడానికి నానాతంటాలు పడాల్సి ఉంటుంది. ప్రస్తుతం 'ఆటో'లపై ఆధారపడిన అన్నదాతలు రాత్రి వేళల్లో తోటలవైపు రావాల్సిన అవసరం లేకపోవడం, పోలీసుల గస్తీ తగ్గుముఖం పట్టడం దొంగలకు వరంగా మారింది.

**-గతంలోలా ముందస్తు చర్యలే శరణ్యం..!**

గత అయిదేళ్ల కిందట ఇలాగే వరుస చోరీలు జరుగుతుండటంతో పోలీసులు, విద్యుత్తు అధికారులు రైతులకు అవగాహన కల్పించి నియంత్రికలను ధ్వంసం చేయకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. వాటికి అదనంగా ఖర్చయినా దొంగలు నియంత్రికలను ధ్వంసం చేయడానికి ఎక్కువ సమయం పట్టడం, పెద్దగా శబ్దం వచ్చే అవకాశం ఉండటంతో దొంగలు వాటివైపు ఆసక్తి చూపకపోవడం గమనార్హం. సోమవారం జరిగిన సంఘటనల్లో అలా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన నియంత్రికలను వదిలేసి మిగిలిన వాటి ధ్వంసానికి దొంగలు పాల్పడటం విశేషం. నియం త్రికల చోరుల ఆనవాలు నేటికీ దొరక్కపోయినా ప్రత్యేక ఏర్పాట్లతో కనీసం వాటి ధ్వంసాన్ని కొంతలో కొంతైనా నివారించే అవకాశం ఉంటుందని విద్యుత్తు అధికారులు పేర్కొంటున్నారు.



రాగితీగలే లక్ష్యంగా నియంత్రికల ధ్వంసం



ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



రెండు నియంత్రికలు ధ్వంసంతో దిక్కుతోచని స్థితిలో రైతు గోపాల్



నియంత్రిక ధ్వంసంతో పంటనెలా కాపాడుకోవాలోనంటున్న రైతు బ్రహ్మనందరెడ్డి



పంటసాగుపై ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి





ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ కాపు, వేడుకల్లో మహిళలకు చీరలను పంపిణీచేస్తున్న ప్రభుత్వ విప్ కాపు

**కణేకల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీ మనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మహిళలకు చీరలను పంపి ణీచేసి క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి వేడుకలను ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్తు జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం ఇక్కడ జరుపు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ సుఖశాంతులతో సం తోషంగా ఉండాలని కోరారు. యేసు జననం ప్రపంచానికి ఒక మార్గ దర్శనమని తెలిపారు. జీవితం పరిపూర్ణత యేసులో గుప్తమై ఉందని పేర్కొ న్నారు. ఇలాంటి కార్యక్రమానికి ఆహ్వానించిన ఫాస్టర్ మత్తయ్యకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ ఫ్లారెన్స్ నిర్మల, మాజీ ఎంపిపి అలేరు రాజగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గవి గేరి నాగిరెడ్డి, కణేకల్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మాజీ మార్కెట్ యా ర్డు వైస్ ఛైర్మెన్ ఎంఢ్ర కాయల వన్నూరప్ప, మారంపల్లి మారన్న, కేంగుంట రామిరెడ్డి, మండల జేసి ఎస్ కన్వీనర్ హను మంతరావు, డాక్టర్ సోమన్న, మారెప్ప, పోలీస్ ప్రసాద్, ఫాస్టర్లు, వైయస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల కోసం పిజెఆర్ ట్రస్టు..

### - సేవ చేయడమే మహాపుణ్యం.. - మహా పుణ్యం నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు కావాలి.. - టిడిపి సీనియర్ నేత పిజెఆర్



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

ప్రజలకు నిరంతరం సేవ చేయాలని 2010 ఏప్రిల్ 19న పిజెఆర్ ట్రస్ట్ స్థాపించినప్పటి నుంచి గుంతకల్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆ ట్రస్ట్ చైర్మన్ టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. 14 సంవత్సరాల నుంచి గుంతకల్ నియోజకవర్గం జిల్లా ఇతర జిల్లాలకు ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నామన్నారు.

చలివేంద్రాలు, వేరుశనగ పంపిణీ చేసే చోట రైతన్నలకు అన్నసేవా కార్యక్రమం ఆలయాలకు అన్న సేవా కార్యక్రమం, వితంతు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ, విద్యార్థులకు గ్రంథాలయాలు పంపిణీ, విద్య వైద్యం కోసం నిరంతరం ఆర్థిక సహాయాలు, వివాహాలకు పెళ్లి దుస్తులు తాళిబొట్టు మెట్టెలు, క్రీడాకారులకు చేయూత, అత్యవసరం కోసం అంబులెన్స్‌లు, మరణించిన వారిని స్మశాన వాటికను తీసుకెళ్లడానికి కైలాసరతాలు, వివాహాలకు ఉచిత బస్సులు మినరల్ వాటర్ ట్యాంకులు, 2వేల మంది ఉపాధి కల్పన కోసం ర్యాలీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీ, ఆలయాల నిర్మాణం ఆలయాల మరమత్తుల కోసం విరాళాలు యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ, వికలాంగులకు ట్రై సైకిళ్లు, కుల మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు, గుత్తి పామిడి ప్రభుత్వాసుపత్రులలో రోగులకు వారి సహాయకులకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు అన్నసేవా కార్యక్రమం, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.

సేవ చేయడం మహా పుణ్యమని ఆ పుణ్యమంతా నియోజకవర్గ ప్రజలు రైతన్నలకు కార్మికులకు విద్యా వంతులకు మహిళలకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని కోరుకుంటున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. 2024లో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు.

# రూ.2 కోట్లు విలువైన స్థలం అన్యాక్రాంతం కావాల్సిందేనా..!

### - ఉరవకొండ షిరిడిసాయి నగర్‌లో ఆక్రమణలోనే పబ్లిక్ పర్పస్ స్థలం - దాదాపు పదేళ్ళు కావస్తున్నా పట్టించుకునే నాధులే కరువైన దైన్యం

### - స్థలం చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో పంచాయతీ - పంచాయతీ స్థలాలను సొంత జాగీరులా అమ్ముకొంటున్నా చర్యలు శూన్యం





షిరిడిసాయి నగర్‌లోని పబ్లిక్ పర్పస్ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న టీ కొట్టు, టీ కొట్టు వెనుక ఖాళీగావున్న విలువైన స్థలం

**ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని షిరిడిసాయి నగర్‌లోగల మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన దాదాపు 2 కోట్ల రూపాయలు విలువచేసే పబ్లిక్ పర్పస్ స్థలం (ప్రజా ప్రయోజనార్థం వదలబడిన స్థలం) అన్యాక్రాంతమ వుతున్నా పట్టించుకునేవారే కరువ య్యారు. కాలనీలో జరిగిన స్థలాల లేఅవుట్‌లో గ్రామ పంచాయతీకు సర్వే నంబర్ 566/ఏలో 19 సెంట్ల స్థలం వదలబడింది. అయితే సదరు స్థలాన్ని గ్రామ పంచాయతీ ఇప్పటి వరకు కూడా స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనాలైన బడి, గుడి ఇతరత్రా అవసరాలకు కేటాయించకపోవడంతో దాదాపు 10 సంవత్సరాలుగా స్థలంలో ఆక్రమణ పర్వం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. విలువైన ఖాళీస్థలంపై కన్నేసిన ఒకరు కొన్నేళ్ల క్రితం టీకొట్టు ఏర్పాటు చేసుకొని నేడు నివాసగృహంగా మార్చుకున్నా గ్రామ పంచాయతీ పట్టించుకోవడంలేదు. దీంతో మరొకరు కూడా ఆ స్థలం పక్కనే మరో షెడ్డు ఏర్పాటు చేసుకోవడానికి యత్నించి ఖాళీ స్థలంలో షెడ్డు నిర్మాణానికికై రాత్రికి రాత్రే బండలు పాతించేశారు. ఈ విషయాన్ని నాడు 'వార్త' వెలుగులోకి తీసుకురావడంతో పంచాయతీ అధికారులు నిర్మాణాలు జరగకుండా అడ్డుకున్నారేగాని టీకొట్టును మాత్రం తొలగించలేకపోయారు. పత్రికల్లో ఆక్రమణలపై వార్తలు వచ్చినపుడు ఆక్రమణదారుకు స్థలం ఖాళీ చేయాలని కోరడం తప్ప పోలీసులకు పిర్యాదు చేసి స్థలాన్ని ఖాళీ చేయించి చట్టపర చర్యలు తీసుకోవాలని కోరిన దాఖలాలే లేవని చెప్పాలి. పట్టణంలోనే అత్యంత ధనికులు నివశిస్తున్న, కోట్ల రూపాయలు విలువచేసే పెద్ద పెద్ద భవంతులు కలిగిన షిరిడిసాయి నగర్‌లో నేడు ఒక సెంటు స్థలం ఎంత తక్కువన్నా 10 లక్షల రూపాయలు ధర పలుకుతుండగా పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలం విలువ నేడు దాదాపు కోటి రూపాయల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అంత విలువైన స్థలాన్ని కాపాడుకోవడానికిగాను గ్రామ పంచాయతీ కనీసం స్థలం చుట్టూ కంచె ఏర్పాటుచేసి హెచ్చరికల బోర్డు సైతం ఏర్పాటు చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థంకాని పరిస్థితి నెలకొంది. పంచాయతీకు పాలకవర్గం, అధికారుల మనకెందులేనని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాలకవర్గం, అధికారులు ఇప్పుడు మేలుకోకపోతే కాలనీలో భవిశత్తులో బడి, గుడి నిర్మించాల్సి వస్తే గజం స్థలం కూడా లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క షిరిడిసాయి నగర్ కాలనీలోనే కాకుండా పంచాయతీకు చెందిన కోట్ల రూపాయలు విలువచేసే పబ్లిక్ పర్పస్ స్థలాలను గత కొన్నేళ్ళుగా కొందరు రాజకీయ పలుకుబడి కల్గిన వ్యక్తులు తమ సొంత జాగీరు అన్నట్టు అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. పట్టణంలోని కాలనీల్లో ఎక్కడైనా ఎవరైనా ఒక్క అడుగు స్థలం ఆక్రమించుకొని ఇంటివద్ద ప్రహరీగోడ లేదా, అరుగు కట్ట, మెట్లు నిర్మించుకుంటే క్షణాల్లోనే అక్కడికి వెళ్లి నానా హంగామా చేసి కట్టడాలకు కూలదోయించే అధికారులు కోట్లు విలువ చేసే స్థలాల పరిరక్షణకై ఎందుకు దృష్టి పెట్టడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తు అవసరాలకోసం ఉపయోగపడే పబ్లిక్ పర్పస్ స్థలాల రక్షణకు అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# ప్రశాంతి నిలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ప్రశాంతి నిలయంలో క్రిస్మస్ పర్వదిన వేడుకల దృశ్యం

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపం నందు శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సభ్యులు చక్రవర్తి ఈ వేడుకలను ప్రారంభించారు. సత్యసాయి బాబా మహాసమాధి చెంత దేశవిదేశీ భక్తులు భక్తిగీతాలు ఆలపించారు. క్రిష్టియన్ సాంప్రదాయ పద్ధతుల్లో ఈ వేడుకలు జరుపుకున్నారు. స్లైలిష్ దేశానికి చెందిన భక్తులు ప్రశాంతి నిలయంలో గణేష్ గేట్ ఎదురుగా ఉన్న 35 అడుగుల క్రిస్మస్ చెట్టు ను ఏర్పాటు చేసి ఆ చెట్టుకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. వారి భాషలో భజనలను ఉత్సాహంగా ఆలపించారు. క్యూజాం, స్పెయిన్, చెక్ రిపబ్లిక్ దేశభక్తులు పాల్గొన్నారు. సాయంత్రం సాయికుల్వంత్ హాలులో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నిలయం విదేశీభక్తులతో కిటకిటలాడింది.

# రాష్ట్రప్రభుత్వం తరపున పట్టు చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే

### - ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్‌నారాయణ



పట్టుచాదర్ సమర్పిస్తున్న ఎమ్మెల్యే, తాజ్‌బాబు

**పెనుకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

ప్రసిద్ధి గాంచిన శ్రీ బాబయ్య స్వామి 751వ ఉరుసు మహోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారా యణ..స్వామికి పట్టు చాదర్ సమర్పించారు. అధికారుల, భక్తులు, ఫక్కీర్లు, పీఠాధిపతి తాజ్ బాబా ఇతర ముఖ్యులతో కలిసి ఊరేగింపుగా వెళ్లి పట్టుచాదర్‌ను స్థానిక బాబయ్యస్వామి దర్గాలో ఎమ్మెల్యే సమర్పించారు. అనంతరం దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, స్థానిక పెనుకొండ నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, మండల కన్వీనర్ నాగులూరు బాబు, నగర పంచాయితీ కౌన్సిలర్లు, నాయాకులు, తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 25-12-2023 PM 10:34 Page 1



# అన్యాక్రాంతం అవుతున్న శ్రీ లక్ష్మీరంగనాథస్వామి దేవాలయ భూములు

**-పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు -చేతులు తడిపితే మారుమాట్లాడని నాయకులు**





బండలు పాథడానికి సిద్ధం చేసిన దృశ్యం , ప్రభుత్వస్థలం బోర్డును అక్రమించుకొని కంచె వేసిన దృశ్యం

**బ్రహ్మసముద్రం డిశంబర్ 25 ప్రభాతవార్త,**

మండంలోని వేపులపర్తి గ్రామంలో శ్రీలక్ష్మీరంగనాథస్వామి దేవాలయానికి 100 ఎకరాలమేర సాగుభూమివుంది భైరవానితిప్ప ప్రాజెక్టుకు సాగునీరువస్తే భూములు రైతులు కౌలుకు తీసుకొని పంటలు ప ండించుకొని రైతులు కౌలు దేవాదాయశాఖకు చెల్లిస్తారు. ప్రతి సంవత్సరం జాతర,పశువుల జాతర సమయంలో వేలాధి భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొని కోరిన కోర్కెలు తీర్చేకొంగు బంగారంగా స్వామివారిని ప్రజలు కొలుస్తారు.దేవాలయానికి సంభందించి 100 ఎకరాల భూములు వున్నాయి వీటిలో వేపులపర్తి నుండి బ్రహ్మసముద్రంకు వెళ్ళే రస్తాలో అనధికారికంగా రస్తా పక్కన నివాసా లను ఏర్పాటుచేసుకోవాలని ప్రజలు నల్లబండలు పాతడానికి రెడీఅవుతున్నారు. దేవాదాయ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన అధికారులు పట్టించుకోకుండా పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.గతంలో ఓవివాదంలో పంచాయితీ కార్యదర్శి ప్రభుత్వానికి సంబందించిన స్థలం అని బోర్డు పాతినా రాజకీయనాయకులు ప్రోద్భలంతో ప్రజలు బోర్డును లోపలికి వేసుకొని కంచెవేసుకొన్నారు గతంలో లక్షల విలువచేసే స్థలంలో భవననిర్మాణం గ్రామస్తులు చేపడితే పట్టించుకోకుండా దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్టు అదికారులు చుట్టపు చూపుగా చూసిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇదిలా వుండగా రాజకీయ నాయకులు తమవారికి చేతులు తడుపుకొని దేవాలయ భూముల్లో షాపులు పెట్టుకొనేలా చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.దేవాలయానికి లక్షల్లో ఆదాయంవున్నా అధికారులు ఎవరుపడితేవారు దొరికినంత దోచుకొని భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దేవాలయ భూములను అధికారులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతారా లేక పట్టిపట్టనట్టు వ్యవహరిస్తారా వేచిచూడాలి.

## ఘనంగా శ్రీఅరూడచన్నమల్లప్ప జాతర మహోత్సవం

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 25 ప్రభాతవార్త,**



యాగంచేస్తున్న దృశ్యం

మండంలోని సుగేపల్లిలో శ్రీఅరూడచన్నమల్లప్పస్వామి వారి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్తీకమాస సోమవారం 11వ పీఠాధిపతి శ్రీచన్నమల్లప్ప స్వామి అధ్వర్యంలో రుద్రాభిశేకం,బిల్వార్చన, శాతిహోమం నిర్వహించి ప్రత్యేక పూజలతో ప్రజలకు తీర్థప్రసాదాలు అందించారు.సోమవారం రాత్రి చన్నమల్లప్పస్వామి వారిని గుర్రంపై మేళతాళాలతోఊరేగింపు పీఠాధిపతుల సమాదులవరకు ఊరేగింపు నిర్వహించి భక్తుల అశీర్వాదాలు అందిస్తారు.

## అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యం-ఉన్నం వరలక్ష్మీ

**-బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో అడపడుచులకు చీరల పంపిణీ**

**బ్రహ్మసముద్రం డిశంబర్ 25 ప్రభాతవార్త,**



బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం దృశ్యం

మండలంలోని పదమటి కోడిపల్లి, గొల్లలదొడ్డి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజి ఎంయల్ఎ ఉన్నం హనుమంతరాయచౌదరి అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంకు మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్న కార్యక్రమంలో కళ్యాణదుర్గం యువనేత మారుతిచౌదరి సతీమణి వరలక్ష్మీకి కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ హామీల కరపత్రాలను ప్రజలకు అందిస్తు అడపడుచులకు చీర,పసుపు,కుంకుమలు అందించి వారి కష్టాలను తెలుసుకొంటూ ప్రజల గుమ్మంలో కాలుమోపి వైసీపి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు బాగుపడాలి,నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు వివరించారు. ప్రతిఒక్కరూ గతంలో జరిగిన అభివృద్ధిని గమనించి ప్రజలు తెదేపాకు ఓటువేసి గెలిపించాలని అన్నారు.వైసీపి పాలనలో రోడ్లు గుంతల మయం అయ్యాయని ప్రజలకు పన్నుల భారంలో ప్రజల నడ్డి విరిచి పన్నులు వసూలుకు పాల్పడుతూ శాశ్వతమైన అభివృద్ధిని పక్కనపెట్టి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న వైసీపిని 2024లో గద్దెదింపాలని అన్నారు.మోసపూరిత హామీలను జగన్ ప్రజలకు చెప్పి 2019లో పార్టీని గెలిపించుకొన్నారని అన్నారు.గడిచిన నాలుగు సంవత్సరాలలో రైతులను మోసంచేసి డ్రిప్ పరికరాలు సబ్సిడీ అందించకుండా రైతులకు మరింతభారం అయ్యేలా చేశాడని రైతులను కష్టకాలంలో అదుకోవాల్సింది పోయి రైతులను పట్టించుకోకుండా పరిపాలన సాగించాడని రైతులకు వివరించారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యదిక మెజారిటీతో గెలిపిచాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్‌లు దండు సత్యానారాయణ, తిమ్మప్ప చౌదరి,సబాన్,విరుపాక్షీరెడ్డి,కన్నేపల్లి రాజశేఖర్,లింగన్న,చిత్తప్ప,మండల వ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## ట్రాఫిక్ అంతరాయంగా ప్రధాన రోడ్ల పక్కన నిలబెడుతున్న వాహనాలు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలో కొన్నిరోజులుగా రోడ్డువిస్తరణలో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డు వేస్తున్నారు. ప్రధాన రోడ్డు ఇరువైపులా వేసిన రో డ్డుపైన వాహనాలను నిలపడంతో ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం జరుగుతుందని సోమవారం పట్టణ ప్రజలు తెలుపుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం జరగకుండా రోడ్డు విస్తరణ పనులు చేస్తుంటే అదే రోడ్డుపై వాహనాలు నిలబెట్టి ట్రాఫిక్ మరింత అంతరాయం జరుగుతుందని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు.

## ఇద్దరి మధ్య ఘర్షణ.. ఒకరు మృతి

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



మృతి చెందిన వ్యక్తి

మండలంలోని నారాయణపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఇద్దరి మధ్య గర్షణ జరగగా ఒకరు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. నారాయణపురంకి చెందిన గాజుల ప్రభాకర్ రెండు రోజుల కిందట తన ద్విచక్ర వాహనానికి మరమ్మత్తులు చేయమని మృతుడు రామాంజినేయులు కుమారుడు రాజును అడిగినట్లు తెలిపారు. దీనికి అతను నిరాకరించడంతో ఆదివారం రామాంజినేయులు, ఇంటి దగ్గరికి వెళ్లి గొడవపడి రామాంజినేయులపై ప్రభాకర్ దాడి చేయడంతో మృతి చెందాడు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**కుందుర్పి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



పూర్వ విద్యార్థుల కలయిక దృశ్యం

1998-1999 విద్యా సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులం ఏదో ఒక సందర్భంలో కలిసిన మిత్రులం కొంత మంది మాత్రమే ఉంటే, కొందరు విద్య, ఉపాధి, వివాహం వంటి కారణాలతో ఎక్కడెక్కడో వెళ్లి స్థిరపడడం జరిగింది. అయితే ఇన్నేళ్ల తర్వాత మేము చదువుకున్న పాఠశాలలో గడిపిన మధుర క్షణాలు, ఆత్మీయ పలకరింపులు, మన గురువుల వాత్సల్యం మరపురానివి, ఈ పాతికేళ్లలో విద్యా, ఉద్యోగం, పిల్లల బాధ్యతల్లో మునిగి తేలిన మేం ఉరుకు పరుగుల జీవితాల్లో ఒక రోజుని మరలా మా మిత్రులతో ఉపాధ్యాయులతో గడిపిన పాత జ్ఞాపకాలను నెమరు వేసుకునే అపూర్వ అవకాశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పూర్వ ప్రధానోపాధ్యాయులు ఈశ్వరప్ప అలాగే పూర్వ ఉపాధ్యాయులు గురు సిద్దమూర్తిసార్, కిష్టప్ప, వెంకటేశులు, విజయ్‌భాస్కర్, స్వరలత, శివకుమార్ పాల్గొన్నారు.

## బిజిఎస్ సమైఖ్య చర్చావేదిక గోడపత్రికలు విడుదల.....

**రాయదుర్గం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



గోడపత్రికలను విడుదల చేస్తున్న మాజీ మంత్రి కాలవ..

జనవరి 6వ తేదీన విజయవాడలో బంజార గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే చర్చావేదిక గోడపత్రికలను జిల్లా డిటిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సోమవారం విడుదల చేశారు. రాయదుర్గం టిడిపి కార్యాలయంలో సమైఖ్య జాతీయ అధ్యక్షులు మహేష్‌బంజారాతో కలిసి ఆయన గోడపత్రికలను విడుదలచేశారు. విజయవాడలో జనవరి 6వ తేదీన బంజార గిరిజన సమాఖ్య రాష్ట్ర, జాతీయ కమిటిల ఆధ్వర్యంలో చర్చావేదిక నిర్వహిస్తున్నామని వారుతెలిపారు. ఈకార్యక్రమంలో బిజిఎస్‌నాయకులు నాగరాజునాయక్, శ్రీకాంత్‌నాయక్, మనోహర్ పాల్గొన్నారు.

## ఘనంగా పాపుల రక్షకుడు జన్మదిన వేడుకలు

**గుమ్మఘట్ట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



షాలేము క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు

పాపుల రక్షకుడు యేసుక్రీస్తు జననం దినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా క్రిస్మస్ సందడి నెలకొంది క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో షాలేము క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ ప్రార్థన మందిరంలో సంఘ నాయకులు పి.జాన్‌పాల్, సంఘ కాపరి పి.జాన్సన్ మాట్లాడుతూ.. యేసుక్రీస్తూ 2023వ సంవత్సరము కిందట మానవునిగా కన్యకైన, గర్భమందు పారిశుద్ధఆత్మ ద్వారా మానవులు చేసిన ప్రతిపాపమును పవిత్ర పరచుటకొరకై యేసు క్రీస్తు మానవుడిగా జన్మించారు. ఆయన జన్మించిన పిమ్మట ముప్పై మూడున్నర సంవత్సరాలు భూమి మీద మానవుని రూపంలోనే ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో షాలేము క్రిస్టియన్‌బ్రదర్ అసెంబ్లీ ప్రార్థన మందిరం నాయకులు జాన్ పాల్ కాపరి జాన్సన్‌గోనభావి సంఘ పెద్ద దేవిడ్ రెడ్డి ఫైయింటి తిమోతి కలుగోడు సమూయేలు, సంఘ పెద్దలు సంఘ సభ్యులు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

**రాయదుర్గం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



క్రిస్మస్ వేడుకలు జరుపుకొంటున్న దృశ్యం...

పట్టణంలోని రాజీవ్ గాంధి కాలనీలో ఉన్న జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ (జేసిఎం) చర్చిల్లోను మరియు వివిధ ప్రాంతాల్లో చర్చిల్లో సోమవారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ చర్చిలో మహిమగల సంఘంలో క్రిస్మస్ వేడుకలను ఫాస్టర్ సల్మాన్ హంపన్న ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రభు లోక రక్షకుడని ఆయన యుగపురుషుడని, శకపురుషుడని ప్రసంగాలను బళ్లారి నుండి వచ్చిన ఫాస్టర్ శామ్యూల్ రవి తెలియజేశారు. అనంతరం చర్చిలో కేక్‌కట్‌చేసి అనాథలకు చీరలను పంపిణీ చేశారు. అలాగే పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న చర్చిల్లో కూడా వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేట్టారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుప్రభు జగన్‌కు మంచిబుద్ధి ప్రసాదించు...

**బొమ్మనహాళ్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



ప్రార్థన చేస్తున్న అంగన్వాడీలు...

ఏసుప్రభు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మంచి బుద్దిని ప్రసాదించాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సోమవారం క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్ల సమ్మెలో భాగంగా 14వ రోజు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చూడాలని ఆ ఏసుప్రభువుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి లావణ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## గొంతెమ్మ కోర్కెలు కాదు

**- ఇచ్చిన హామీలే నెరవేర్చమంటున్నాము**

**- వృకాసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగరాణి**

**చిలమత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలు కోరింది గొంతెమ్మ కోర్కెలు కాదని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలనే నెరవేర్చమని అడుగుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగరాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్ర సందర ్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని మహిళలు తమ హక్కుల సాధన కోసం రోడ్డుపైకి వచ్చి 14రోజులుకావస్తున్నా ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడం దారుణమ న్నారు. 13వ రోజున గ్రామాల్లో అంగన్‌వాడీలకు మద్దతుగా కొవ్వొత్తులతో ప్రదర్శన చేయడం సంతోషంగా వుందన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్ వాడీలకు నెలకు 26 వేల రూపాయల వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర ్యం కల్పించాలని యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 14వ రోజు సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ప్రత్యేకంగా నిరసన తెలిపారు. ముఖ్య మంత్రికి మంచి బుద్దిని ప్రసాదించి తమ న్యాయమైన కోర్కెలు తీర్చేలా ఆశీర్వదించాలని మండల కేంద్రంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వృకాసం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి పెద్దన్న, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ శ్రీనివాసులు, అంగన్‌వాడి యూనియన్ నాయకులు శోభారాణి, పద్మావతి, వనజ, సునీత, పుణ్యవతి, తులసి, సిఐటియు మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, కోశాధికారి రామచంద్ర, ఇళ్ల స్థలాల పోరట కమిటీ ప్రధాన కార్యదర్శి చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసుప్రభు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే విధంగా సీఎంకు మంచి బుద్ధి ప్రసాదించండి... సిఐటియు

**రాయదుర్గం రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి జగన్ చిత్రపటం ముందు నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు....

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలం టూ చేపడుతున్న నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరుకుంది. దీంతో సోమవారం పట్టణంలో క్రిస్మస్ సంర్భంగా కేక్‌కట్‌చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు నాయకులు మరియు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మెపట్ల స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. స్వయాన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అంగన్వాడీ వర్కర్లను ఈ విధంగా ఇబ్బం దులకు గురిచేయడం ఏంటని ప్రశ్నించారు. అందుకనే క్రిస్మస్ సందర్భంగా కనీసం ఏసుప్రభు అయినా ముఖ్యమంత్రికి మంచి బుద్దిని ప్రసాదించి అంగన్వాడీ వర్కర్లు చేస్తున్నటువంటి సమ్మెపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మా సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని రానున్న రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ, శోభ, లతా, హేమలత, చంద్రకళ, రాయదుర్గం మండలం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పోరాటాల ఫలితమే ఐదు కల్లు సదాశివనగర్

**-ఐదు కల్లు సదాశివనగర్‌లో సిపిఐ స్మారకస్థూపం ఆవిష్కరణ**

**లేపాక్షి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



ఐదు కల్లు సదాశివన్ స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షికి సమీపంలోని వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎదురుగా సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో జరిగిన భూపోరాటంలో ఐదు కల్లు సదాశివనగర్ ఏర్పాటైంది. సోమవారం స్వాతంత్ర్య సమరయో ధుడు సిపిఐ పారాటాల యోధుడు ఐదు కల్లు సదాశివన్ గుర్తుగా స్మారకస్థూపం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ నేతృత్వంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమయ్యయాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిపిఐ పోరాట ఫలితంగా బడుగు, బలహీన వర్గాల వారికి భూములు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. సిపిఐ పోరాట ఫలితంగానే ఐదు కల్లు సదాశివనగర్, నీలం రాజశేఖర్‌రెడ్డినగర్‌లు ఏర్పాటు అయ్యాయన్నారు. సిపిఐ మండల కార్యదర్శి శివప్ప మాట్లాడుతూ సిపిఐ పార్టీ నేతృత్వంలో 2007న భూపోరాటం ద్వారా ఐదు కల్లు సదాశివనగర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాజుల దేవరకొండ సమీపంలో భూ పోరాటాలను చేయడమే కాక పలు ఉద్యమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో మద్దిపిలో పేద రైతులకు భూములను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, వినోద్‌కుమార్, బాబు, గౌతమ్, మంజునాథ్, మారయ్య, వెంకటేష్, ఏఐటియుసి నాయకులు గోవిందు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీవాజ్‌పేయి జయంతి వేడుకలు

**లేపాక్షి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళుల అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని బిసలమానేపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహామూర్తి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని, భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపకులు అటల్‌బిహారీవాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి మండల కన్వీనర్ మాట్లాడుతూ బాజ్‌పేయి ప్రధానిగా వున్న సమయంలో భారతదేశంలో పలు మార్పులు తీసుకరావడం జరిగిందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి పరచడంలో విశేష కృషి చేశారన్నారు. భారతదేశ ప్రతిష్టతను ప్రపంచ దేశాలకు వ్యాప్తి చేసిన వారిలో వాజ్‌పేయి ప్రముఖుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అసెంబ్లీ కో కన్వీనర్ వెంకటశివప్ప, మాజీ అధ్యక్షులు బద్రి, జిల్లా నాయకులు గోవింద్‌రెడ్డి, నాగేంద్ర, మండల నాయకులు, బిజెవైఎం అధ్యక్షులు డి.రాజు, నాగరాజు, అమర్నాథ్, శివకుమార్, అభి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చదనంపై గొడ్డలి పెట్టు

**-అరకొర తనిఖీల్లో అటవీశాఖాధికారులు**

**-నామమాత్రపు ఫెనాల్టీలతో తప్పించుకుంటున్న కలప వ్యాపారులు**

**లేపాక్షి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



పెద్దవేపమాన్లను నరికివేసిన దృశ్యం



పచ్చని చెట్లను జెసిబితో తొలగిస్తున్న దృశ్యం

పచ్చదనాన్ని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుండగా కొందరు కలప వ్యాపారులు పచ్చని చెట్లను అడ్డంగా నరికివేస్తున్నారు. పచ్చదనాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సి వుండగా కొందరు అక్రమ కలప వ్యాపారులు పచ్చదనానికి గొడ్డలిపెట్టుగా మారారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల మండలంలో పలుచోట్ల పచ్చని చెట్లను నరికివేశారు. గత మూడు రోజులుగా మండల పరిధిలోని బయనపల్లి సమీపంలోని ఓ కలప వ్యాపారి కొన్ని వేపచెట్లను అడ్డంగా నరికివేశారు. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టి, పట్టనట్లు వ్యవహరిస్తున్నారన ్న ఆరోపణలు వున్నాయి. ప్రధానంగా సెలవు రోజుల్లో ఆ కలప వ్యాపారులు పచ్చని చెట్లను నరికివేస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. క్రిస్మస్ రోజు కూడా జెసిబితో కొన్ని చెట్లను వేళ్లతో సహా పెకలించి వేసినట్లు తెలుస్తోంది. సెలవు రోజుల్లోనే ఈ మొద్దులను కూడా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అటవీశాఖ అధికారులు ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లోని చెట్లను సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది. అయితే ఆ చెట్లను నరికివేసిన సమయంలో నామమాత్రంగా ఫెనాల్టీలు విధిస్తూ చెట్ల నరికివేతదారులను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. విషయంపై అధికారులను వివరణ కోరగా పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఒక చెట్టును నరికివేస్తే అపరాధ రుసుముతో పాటు అదే ప్రాంతంలోనే మరో 10 మొక్కలను నాటే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని అటవీశాఖ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## శ్రీఅయ్యప్ప ఆలయంలో అన్నదానం

**హిందూపురం టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



అన్నదానం చేస్తున్న ఆర్‌కె ఖలీల్

పట్టణంలోని బెంగుళూరురోడ్డులో వున్న శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా స్థానిక మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ ఫిర్దోస్‌భాను ఆర్‌కె ఖలీల్ సౌజన్యంతో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హిందూపురంలో వున్న అయ్యప్ప ఆలయాల్లో కెల్లా ఈ ఆలయంలో ప్రతిరోజుమధ్యాహ్నం దాదాపు వెయ్యిమందికిపైగా మాలదారణ భక్తులు భిక్షస్వీకరిస్తారు. ఈసందర్భంగా విరాళమందించిన వైసిపి నాయకులు ఆర్‌కె ఖలీల్‌ను డిఇ రమేష్‌కుమార్, గురుస్వాములు సత్కరించారు.

## ఘనంగా బాబురెడ్డి జన్మదిన వేడుకలు

**హిందూపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణు

పెనుకొండ నియోజకవర్గం వైసిపి మాజీ సమన్వయకర్త, ప్రస్తుతం హిందూపురం వైసిపి వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న చల్లాపల్లి బాబు రాజేంద్రప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కార్యాలయంలో దీపికవేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా మున్సిపల్‌కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, రామచంద్ర, మాజీ కన్వీనర్ నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, తదితరులు బాబురెడ్డిని గజమాలతో సత్కరించి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా పెనుకొండకుచెందిన వాల్మీకికార్పోరేషన్‌చైర్మన్ పొగాకు రామచంద్ర, దిలీప్‌రెడ్డి, తదితరులుకూడా బాబురెడ్డిని కలిసిశుభాకాంక్షలు తెలిపారు.

## సెబ్ అధికారులకు పట్టుబడ్డ అక్రమ మద్యం

**పుట్టపర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా సెబ్ అధికారుల దాడులో పట్టు బడ్డ అక్రమ మద్యం వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయి వద్ద నుండి 100 కర్ణాట అక్రమ మద్యం పాకెట్లు, ఒక ద్విచక్రవాహనం సీజ్ చేసి కేసునమోదు చేశారు. అలాగేమడకశిర సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి ఒక మద్దాయి వద్ద నుండి 38 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ధర్మవరం సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయి వద్ద నుండి 25 కర్ణాటక మద్యం పాకెట్లు, పుట్టపర్తి సెబ్ స్టేషన్ పరిధిలో నారసింపల్లి తాండా నందు బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

## నేటి నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

**పుట్టపర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా డిసెంబర 26 మంగళవారం నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయడంజరిగిందని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఉదయభాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామీణ, పట్టణ స్థాయిక్రీడాకారులకు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు క్రీడల నిర్వహణకు సంబంధించి అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఉదయం 11 గంటలకు క్రీడోత్సవాలు ప్రారంభమౌతాయన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని, అంతేకాక క్రీడలకు బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రముఖ బాస్కెట్ బాల్ ఇంటర్నేషనల్ క్రీడాకారుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రముఖ ఒలింపిక్ క్రీడాకారిణి రజనిలు పాల్గొంటారన్నారు. కావున అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను నిరశిస్తూ నేడు ధర్నా

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తి సాయిఆరామం నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జి.ఎం.శేఖర్, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

